5.12, 13-12-2015:- ప్రతి ఏటా జరిగినట్లే బాటసింగారం , హ్యూమనిస్ట్ సెంటర్ లో యువజన అధ్యయన శిబిరం జరిగింది.వి.వి.ఎస్. మూర్తి, ఎన్.విక్రం,డి.హనుమంత రావు, తుమ్మ భాస్కర్, సాంబశివ రావు,తదితరులు రిసోర్సు పర్సన్స్ గా వచ్చారు.

6.21-12-2015:- తెలంగాణా ముఖ్య మంత్రి చండీ యాగం పేరుతో మూఢత్వాన్ని ప్రోత్సహించటాన్ని, ప్రజాధనం దుర్వినియోగ పరచటాన్ని నిరసిస్తూ హేతువాద ప్రజా సంఘాలు కరీంనగర్ లో నిర్వహించిన కార్య క్రమంలో మా.వి.వే. నేతలు ఆర్.బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

7.29-12-2015 :- గుంటూర్ జిల్లా దాచేపల్లి జూనియర్ కాలేజి లో,శాస్త్రవేత్తల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆం.ప్ర.హేతువాద సంఘం , మా.వి.వే. సంయుక్తం గా నిర్వహించాయి. సాంబశివ రావు,హనుమంత రావు, బి.బి.షా,లు పాల్గొన్నారు.

8. 03-01-2016:-కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో సావిత్రీ బాయి ఫులే 185 జయంతి వేడుకలను మా.వి.వే. జిల్లా శాఖ రొన్టాల బుచ్చయ్య అధ్యక్షత న ఘనంగా నిర్వహించింది.

9. 10-01-2016:-గుంటూర్ జిల్లా గోగులపాడు గ్రామంలో బాణామతి పేరున గ్రామస్తులు ఒక వ్యక్తిని హత్య చేసిన ఘటన పై స్పందించి తెలంగాణా నుండి బి.బి.షా, హనుమంత రావు,లు స్వయంగా వెళ్లి మూఢ నమ్మకాలకు వ్యతిరేకం గా ప్రజలను చైతన్య పరిచారు.

10. 11-01-2016 :-కళ్ళకు గంతలు కట్టటం ద్వారా విద్యార్థులను మేధావులను చేస్తామంటూ మోసగిస్తున్న సంస్థల దోపిడీని బయల్పరుస్తూ మా.వి.వే. నాయకులు ఎన్.విక్రం, స్వరాజ్యలక్ష్మి లు , ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ తిరుమల్ సహకారంతో సభ నిర్వహించారు.టి.వి.9 90 నిమిషాల పాటు వారితో చర్చను నిర్వహించింది.

11.25-01-2016:- 'జాతీయ ఓటు హక్కు దినోత్సవం' కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో మా.వి.వే, లోక్ సత్తా ల సంయుక్త నిర్వహణ లో జరిగింది.ప్రజాస్వామ్యం, నైతిక విలువలు గలవారినే ఎన్నుకోవాలని రొంటాల బుచ్చయ్య కోరారు.

12.25-01-2016:- కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోజరిగిన ఎన్.ఎస్.ఎస్.అధ్యయన తరగతుల్లో మా.వి.వే. నేత రొంటాల బుచ్చయ్య'కుల మతాల నిర్మూలన ఆవశ్యకత 'పై మాట్లాడారు.

13. 26-01-2016 :-కుల నిర్మూలన సంఘం వార్షిక సభలో మా.వి.వే నాయకులు కే.వి.ఆర్., విక్రం, స్వరాజ్యలక్ష్మి, సాంబశివ రావు మొదలగు పలువురు పాల్గొన్నారు.

14. 30-01-2016:- కరీంనగర్ జిల్లా కందుగుల గ్రామంలో మా.వి.వే. నిర్వహణలో మూఢ నమ్మకాల నిర్మూలన కోసం బహిరంగ సభ జరిగింది. రొంటాల బుచ్చయ్య, నాస్తిక వెంకట స్వామి , కళామండలి సభ్యులు పాల్గొన్నారు.

15. 06-02-2016 :- ప్రకాశం జిల్లా చీరాలలో జరిగిన అందా బాపా రావు సంస్మరణ సమావేశాల్లో మా.వి.వే. నుంచి సాంబశివ రావు పాల్గొని బౌద్ధం-భౌతిక వాదం పై ప్రసంగించారు. ప్రముఖ హేతువాద ప్రచారకులు బాబు గోగినేని ఈ సమావేశాలను నిర్వహించారు.